



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

ధరణి స్థానంలో భూభారతి

• భీంపూర్‌లో అవగాహన సదస్సులో కలెక్టర్ రాజర్షిషా

భీంపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ధరణిస్థానంలో కొత్తగా భూమి హక్కులకు సంబంధించిన రికార్డు భూభారతి అని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం భీంపూర్ మండలకేంద్రంలో భూభారతి అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిచట్టంపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. భూముల సర్వే మ్యాప్ తయారీ, పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి వారసత్వంగా వచ్చినభూములను నిర్ణీతకాలంలో విచారణ జరపాల్సి ఉంటుందని అన్నారు. పాసు పుస్తకాలలో భూమి పటం భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థకు అవకాశం ఉంటుందన్నారు. రైతులకు ఉచిత న్యాయసహాయం, గ్రామరెవెన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులను మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్ అసైండ్ ఎండోమెంట్, వక్ఫ్‌భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారాలు ఉంటాయని పేర్కొన్నారు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం భూవివాదాల పరిష్కారాన్ని ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వేసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. కలెక్టర్‌కు రైతులు 206 దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమం డీసీసీబీచైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు పాలనాధికారి శ్యామల దేవి, ఆర్డీవో వినోద్ కుమార్, ప్రత్యేక అధికారి కిషన్, డీఏవో శ్రీధర్ స్వామి, తహసీల్దార్ నలంద ప్రియ, ఎంపిడిఓ గోపాల కృష్ణ రెడ్డి, ఉపతహసీల్దార్ హరిదాస్, ఎంపీవో సుమీర్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, నాయకులు మడావి లింబాజీ, కామన్ అశోక్, రమేష్, తదితరులున్నారు.

• నవోదయ పాఠశాల కోసం స్థల పరిశీలన

గుంతలమయంగా మారిన భీంపూర్ రోడ్డును గురువారం రాజర్షిషా పరిశీలించారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి రోడ్డు పరిస్థితిపై కలెక్టర్‌కు వివరించడంతో ధన్నోర వాడుర్ మధ్య ఉన్న రోడ్డును పరిశీలించారు. వెంటనే సదరు కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు గుంతలమయంగా ఉందని, కనీసం మట్టి వేసి రోడ్డును మరమ్మతు చేయాలని ఆదేశించారు.

• భీంపూర్ రోడ్డును పరిశీలించిన కలెక్టర్

మండలంలోని గింజల గ్రామశివారులో నవోదయ స్కూల్ ఏర్పాటుకు కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి పరిశీలించారు. నవోదయ పాఠశాల ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని, ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. వెంటనే భూమికి సంబంధిన వివరాలను పంపాలని అధికారులను ఆదేశించారు.

• వేసవి శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్అర్బన్: సమ్మర్ క్యాంప్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో వేసవి శిక్షణ శిబిరం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాయువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో 6 నుంచి 14ఏళ్ల బాల బాలికలకు, యువతకు వివిధ క్రీడలలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. మే 1 నుంచి 31 వరకు ప్రతీరోజు ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు ఆయా వివిధ రకాల క్రీడలలో నిర్వాహకులు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాసామగ్రిని కలెక్టర్ శిక్షణ నిర్వాహకులకు అందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శిబిరాలకు పంపి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగలవారు గూగుల్‌ఫాం ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందులో వెంకటేశ్వర్లు,గణేష్, పార్థసారథి, డీఈఓశ్రీనివాస్, కోచ్ నిర్వాహకులున్నారు.

మావల మండల కేంద్రంలో మంత్రులు ప్రారంభించే ఇందిరమ్మ మోడల్‌హౌజ్



నెమ్మదిగా ఇందిరమ్మ పనులు!

- జిల్లాలో 17 గ్రామాలకే పరిమితమైన ఇందిరమ్మ ఇళ్లు
- సొంతింటి కోసం నిరుపేదలకు తప్పని ఎదురు చూపులు
- అడ్వాన్సుగా బిల్లులు చెల్లించాలని కోరుతున్న లబ్ధిదారులు
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై స్పష్టత కరువు
- నేడు జిల్లాకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క రాక

జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలు	17
మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు	2,148
ఇప్పటివరకు మార్కింగ్ చేసిన ఇళ్లు	942
బేస్మెట్ లెవల్ పూర్తయిన ఇళ్లు	76
బేస్మెట్ బిల్లులు చెల్లించిన ఇళ్లు	51
మోడల్ హౌజ్ నిర్మాణాలు	17
పూర్తయిన మోడల్ హౌజ్	01

ఆదిలాబాద్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో నత్తనడకన సాగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని 17 మండలాల పరిధిలో మండలానికి ఒక గ్రామాన్ని 17 గ్రామాలను ఎంపిక చేశారు. మొదటి విడత కింద పైలెట్ విలేజ్‌లను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు ప్రారంభమై మూడుమాసాలకు దగ్గర పడుతున్న చాలాచోట్ల పనులు పునాది దశలోనే కనిపిస్తున్నాయి. జిల్లాకు ప్రభుత్వం తొలి విడతలో 2,148 ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో కేవలం 942 ఇళ్ల నిర్మాణాలకు మాత్రమే ఇప్పటివరకు మార్కింగ్ చేశారు. ప్రస్తుతం 76 ఇళ్లు బేసిమిట్ లెవల్‌లో కనిపిస్తున్నాయి. 51 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు లక్ష చొప్పున బిల్లులను చెల్లించారు. మిగితా ఇళ్లకు ముగ్గు కూడా పోయకుండానే వదిలేశారు. అలాగే 17 మండలకేంద్రాలలో ఇందిరమ్మ మోడల్‌హౌజ్ నిర్మాణాలను చేపట్టారు. ఇందులో ఇప్పటివరకు 8 ఇళ్లు రూపులెవల్‌కు చేరుకున్నాయి. ఒక్క మావల మండలంలోనే మోడల్ హౌజ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మావల మండలంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌజ్‌ను ప్రారంభించనున్నారు. వేసవిలోనే ఇళ్ల నిర్మాణ పనులు ఇంత నెమ్మదిగా సాగితే వర్షాకాలంలో పూర్తిగా నిలిచి పోయే అవకాశం ఉంది. వర్షాకాల సీజన్‌కు మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఆ లోపైనా ప్రభుత్వం కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నేరవేరే అవకాశం ఉందంటున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ఇంకెప్పుడిస్తారు

గత పదేళ్లుగా డబుల్‌బెడ్‌రూం ఇంటి కోసం ఎదరు చూసిన దక్కక పోవడంతో ఇందిరమ్మ ఇంటిపై అర్హులైన నిరుపేదలు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. కానీ ప్రభుత్వం పైలెట్ విలేజ్‌లుగా కొన్నిగ్రామాలను మాత్రమే ఎంపిక చేయడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లను ఇంకెప్పుడు ఇస్తారనే ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఎంపికచేసిన గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలంటే మరో యేడాదైనా సమయం పట్టే అవకాశం కన్పిస్తోంది. మరోనెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమైతే ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తిగా నిలిచి పోయే అవకాశం ఉంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉన్న ఇంటిని తొలగించిన లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసక్తి ఉండి సొంత స్థలాన్ని కలిగి ఉన్న లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేసి ఉంటే కొంత వరకైన నిర్మాణ పనులు పూర్తయి ఉండేవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అడ్వాన్స్ చెల్లిస్తేనే పనులు ప్రారంభం

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటిని మంజూరుచేసిన ఆర్థిక ఇబ్బందులతో కొంతమంది నిర్మాణపనులను చేపట్టేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. దీంతో ప్రభుత్వలక్ష్యం నీరుగారిపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అడ్వాన్సుగా కనీసం రూ.50వేలు అయినా చెల్లిస్తే బేస్మిట్ పూర్తయ్యే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత అధికారులు చెల్లించే బిల్లులతో ఇంటి నిర్మాణం పూర్తయ్యే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. మొదట లబ్ధిదారులే పునాదులు తవ్వి బేస్మిట్ నిర్మాణాన్ని పూర్తిచేస్తేనే బిల్లులు చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు. కానీ చేతిలో చిల్లిగవ్వ లేక పోవడంతోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి పునాదులు పడడం లేదని తెలుస్తోంది. మొత్తం ఇంటినిర్మాణం పూర్తయితే ప్రభుత్వం రూ.5లక్షలను చెల్లిస్తోంది. కానీ ముందే కొంతసొమ్మును లబ్ధిదారులకు అందిస్తే ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతమయ్యే అవకాశం ఉందంటున్నారు. ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని మెజార్టీ లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు.

ఊరిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

గతప్రభుత్వ హయాంలోనే నిర్మాణాలు పూర్తయిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై పలువురు లబ్ధిదారులు భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. జిల్లాలో వెయ్యికిపైగా ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని మండలాల్లో అనాధికారికంగా లబ్ధిదారులు నివాసం ఉంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఆదిలాబాద్‌అర్బన్‌లో 782 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. అయిన ఇప్పటివరకు ఏ ఒక్కరికీ డబుల్ బెడ్‌రూంను కేటాయించలేదు. ప్రభుత్వం ఇంకా డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై స్పష్టత ఇవ్వక పోవడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన నిర్వాహణ లేకపోవడంతో పలుచోట్ల డబుల్‌బెడ్‌రూం ఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఉట్నూర్ మండలకేంద్రంలో పూర్తయిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిర్మాణం పూర్తయిన ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

పనులు కొనసాగుతున్నాయి..

• బసవేశ్వర్ (గృహనిర్మాణ శాఖ అధికారి, ఆదిలాబాద్)



జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పనులు కొనసాగుతున్నాయి. పనులను వేగవంతం చేయాలని మండలస్థాయి అధికారులను ఆదేశించాం. కొంతమంది లబ్ధిదారులు ఆర్థికపరమైన ఇబ్బందులతో ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావడంలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మండలస్థాయి అధికారుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి. లబ్ధిదారులకు వెంటవెంటనే బిల్లులు చెల్లిస్తున్నాం. పైలెట్ విలేజ్‌లలో పనులు పూర్తిచేసిన తర్వాత మిగితా పనులను చేపడుతాం.



పీఓ ఖుష్బు గుప్తాను సన్మానిస్తున్న టీజీటీటీఎఫ్ నాయకులు

స్కోచ్ అవార్డు గ్రహితకు టీజీటీటీఎఫ్ సన్మానం

ఉట్నూర్, ఏప్రిల్17(ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా ఉత్తమసేవలు అందిస్తూ స్కోచ్ అవార్డు అందుకున్నప్రాజెక్టు అధికారి కుష్బుగుప్తాను టీజీటీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాంబర్ల ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి శాలువాతో సన్మానించినట్లు తెలిపారు. ఢిల్లీలో స్కోచ్ అవార్డు 2025ను అందుకున్న ప్రాజెక్టు అధికారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవీందర్, టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్‌గణేష్, ఇందల్‌సింగ్‌జాదవ్, గజేంద్రరాథోడ్, మురళి, జాదవ్ విఠల్, ఆడేకృష్ణ, ఆసిఫాబాద్ జిల్లా నాయకులు సలాం శంకర్, రాథోడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులనే ఇందిరమ్మ లబ్ధిదారులుగా గుర్తించాలి

సోనాల, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అర్హులనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా గుర్తించాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. గురువారం పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా, గ్రామప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈపథకంలో గైడెన్స్ కచ్చితంగా పాటించాలని, ఇంటి నిర్మాణం కోసం 400 స్కైర్ యాడ్‌లో మాత్రమే కట్టాలని అవసరమైన లబ్ధిదారులకు ఐకేపీ నుంచి రుణాలు ఇప్పిస్తామన్నారు. ఇంటి నిర్మాణం అధికారులు సూచించిన ప్రకారమే ఇళ్లు నిర్మించాలన్నారు. గ్రామాల్లోని ప్రతీ అర్హుడికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్టు

భీంపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లగడ్ కార్యదర్శి సతీష్ విధులు నిర్వరిస్తుండగా అదేగ్రామానికి చెందిన ఆత్రం లాలు అనే వ్యక్తి తాగిన మైకంలో దూషిస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. కార్యదర్శి ఫిర్యాదుమేరకు భీంపూర్ పోలీసులు గురువారం ఆత్రం లాలును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై ముంతాజ్ అహ్మద్ తెలిపారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

• ఐసీడీఎస్ దంతంపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ విజయ

ఉట్నూర్, ఏప్రిల్17(ఆంధ్రజ్యోతి): పౌష్టికఆహార తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఐసీడీఎస్ దంతంపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ విజయ అన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని తాటిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షోత్సవం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాలు మెరుగుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అజ్మీరాబేగం, కవిత, తులసిబాయి, సుజాత, రత్నబాయి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతువేదికతోపాటు మండలంలోని మెండపల్లి రైతు వేదికలో ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అన్నారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో ఇల్లు లేని నిరుపేదలను ఎంపిక చేయాలని సూచించారు. పూరి గుడిసెలు, పెంకుటిల్లలో నివసిస్తున్న వారి వివరాలు తీసుకొని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలన్నారు. ఒక్కో ఇంటికి రూ.5లక్షల నిధులను నాలుగు విడతలుగా విడుదల అవుతాయని, బేస్మెంట్ లెవెల్ వరకు రూ.లక్ష, లెంటిల్ వరకు రూ.లక్ష, స్లాబ్ పూర్తి అయిన తర్వాత రూ.2లక్షలు, ఇళ్లు మొత్తం పూర్తి నిర్మాణం, రంగులు, బాత్ రూమ్, టాయిలెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత చివరివిడత రూ.లక్ష లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా విడుదల చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం, పంచాయతీ రాజ్ ఏఈ ప్రభుకిరణ్, ఉపాధి హామీ ఏపీవో జాధవ్ శ్రీనివాస్, మేజర్ గ్రామ పంచాయతీ ఈవో సంజీవ్‌రావు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో జీవన్‌రెడ్డి

తల్వార్లతో పోస్టుపెట్టిన ఇద్దరిపై కేసు నమోదు

గుడిహత్నూర్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): సోషల్‌మీడియాలో కత్తులు, తల్వార్లతో పోస్టులు పెట్టిన ఇద్దరిపై నమోదు చేసినట్లు సీఐ భీమేష్ తెలిపారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలోని మహంకాళి ఆలయం వద్ద సునీల్, తరుణ్ అనే వ్యక్తుల పుట్టినరోజు వేడుకల సందర్భంగా ముండే వెంకటి, నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు తల్వార్లతో ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్టులను పెట్టారని చెప్పారుర. తల్వార్లతో దిగిన ఫొటోలు ప్రజలను భయభ్రాంతులను గురిచేసేలా ఉన్నందున గుడిహత్నూర్ పోలీస్‌స్టేషన్‌లో వీరిద్దరిపై పలు సెక్షన్ల కింద కేసును నమోదు చేసినట్లు తెలిపారు. వీరు కత్తులు, తల్వార్లతో ఫొటోలు దిగి వాట్సాప్ స్టేటస్ పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారనే ఫిర్యాదుమేరకు ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవు

నేరడిగొండ, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫీకర్‌అహ్మద్ అన్నారు. మండలంలోని లింగట్ల గ్రామంలో కొందరువ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు కచ్చితమైన సమాచారం మేరకు గురువారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫీకర్‌అహ్మద్ సిబ్బందితో కలిసి లింగట్లలో తనిఖీలు నిర్వహించగా సాబ్లె రంజిత్, సాబ్లె సంజీవ్ అనే వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. రంజిత్ వద్ద సుమారు 184 గ్రాములు సంజీవ్ వద్ద 223 గ్రాముల డ్రైగంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సాబ్లె రంజిత్ సాబ్లె సంజీవ్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మిన, కలిగి ఉన్న, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు.

‘గాంధీ కుటుంబంపై బీజేపీ కక్ష సాధింపు చర్యలు’

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క ఆరోపించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసుల పేరుతో వేధింపులకు గురిచేయటాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు మేరకు గురువారం మండలకేంద్రంలో అంబేద్కర్‌చౌరస్తా వద్దప్రధాన రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. కేంద్రప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాడటాన్ని తట్టుకోలేని మోదీ, అమిత్‌షాలు కలిసి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీ కేసులపేరుతో వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని ఈడీ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తే వచ్చే రోజుల్లో బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మీర్జా యాకూబ్ బేగ్, పరత్‌వాగ్ విశాల్, కనక తులసిరామ్, సూర్యవంశీ గణేష్, నారాయణ, కాంబ్లే పీరాజీ, తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో నిర్వహించి మాట్లాడుతున్న ఆత్రం సుగుణక్క

అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాట్ల పరిశీలన

ఈనెల 20న ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల సంస్మరణ సభను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క తెలిపారు. గురువారం ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి, సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమరవీరుల స్థూపం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు కేటాయించటం జరిగిందని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజలు భారీగా తరలివచ్చి శాంతియుతంగా అమరవీరులకు నివాలర్పించాలన్నారు. సంస్మరణ సభకు రాష్ట్ర మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు విశాల్ పరత్వాగ్, మండల అధ్యక్షురాలు లక్ష్మీబాయి, యాకుబ్ భేగ్, తులసిరామ్, గోపీనాథ్, పీరాజి, గణేష్, నారాయన్, భగవాన్, సునిల్ జాదవ్, సంతోష్ జాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

‘అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి’

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 20న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభకు రావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌కు రగల్ జెండా కమిటీ సభ్యులు ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అధికారికంగా అమరులవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రనలుమూలల నుంచి ఆదివాసీలు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ప్రతిఒక్కరూ పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా జిల్లాఇన్‌చార్జి మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రగల్‌జెండా కమిటీ అధ్యక్షుడు తోడసం నాగోరావు, మాజీఅధ్యక్షుడు కోరెంగ సుంకటరావు, ఆదివాసీ సంఘాలు నాయకులు మెస్రం నాగనాథ్, జుగ్నాక భారత్, తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభ విజయవంతం చేయాలి: తుడుందెబ్బ

నార్నూర్: ఇంద్రవెల్లి మండలకేంద్రంలో 20న జరిగే ఆదివాసుల అమరవీరుల సంస్మరణసభ విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు అన్నారు. గురువారం మండల కేంద్రం కొమురం భీం విగ్రహం దగ్గర సభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘాలు నాయకులు కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల సాధన దిశగా ఉమ్మడి మండలం నుండి అధిక జన సంఖ్యలో ఆదివాసీ ప్రజలు హాజరు కావాలని ఆయనపిలుపునిచ్చారు. వారివెంట డివిజన్ ఉపాధ్యక్షులు మడావి సాగర్, కార్యనిర్వహక అధ్యక్షులు ఆత్రం పరమేశ్వర్, పుసం ఇస్రు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

ఇచ్చోడ, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి గోవింద్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని ముక్రా(బి)లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. శుక్రవారం మండలంలోని ముక్రా(కె), 19న దేవులనాయక్ తండా, 20న సాథ్‌నంబర్, 21న కోకస్‌మన్నూర్, 22న అడేగామ(బి), 23న అడేగామ(కె), 24న గుబ్బ తండా, 25న గాంధీనగర్, జున్ని, 26న బోరిగాం, 27న కామాగిరి, 28న జామిడి, 29న గేర్జర, 30న జాల్దా, మే 18 వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో టీకాల వేయనున్నట్లు చెప్పారు. పాడిరైతులు ఈ సదావాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బోథ్: మండలంలోని కుశలాపూర్ గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ఆస్కారం ఉంటుందని, ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పశువైద్యసిబ్బంది తెలిపారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుశీల్‌తో పాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ మంజూరు పట్ల పాట్నాపూర్ గ్రామస్థుల హర్షం

• ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం

బోథ్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాట్నాపూర్ గ్రామం సమీపంలో రూ2కోట్ల 97లక్షల 18వేలతో నూతనంగా సబ్‌స్టేషన్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ పాట్నాపూర్ గ్రామస్థులు గురువారం ఎంపీ జి.నగేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సబ్ స్టేషన్ మంజూరు వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్క కిషన్, మాజీ సర్పంచ్ పందరం సుగుణ, అరక రవీందర్, నారాయణ, నాథం సంజీవ్, కిషన్, శ్రీనివాస్, లాలూరామ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు క్యారియర్స్ గైడెన్స్ సెమినార్

ఉట్నూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హెచ్‌కేజీఎస్ కన్వెన్షన్ హాల్లో సన్‌రైస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు శుక్రవారం క్యారియర్‌గైడెన్స్ సెమినార్ సాయంత్రం 5గంటలకు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల ప్రతినిధులు గోపాల్‌నాయక్, తలైవాబానోత్‌రాజ్ కుమార్‌లు తెలిపారు. మంచి కోర్సులలో ప్రవేశం పొందడానికి క్యారియర్ గైడెన్స్ సెమినార్ దోహదపడుతుందని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల భవిష్యత్తు కోసం మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.



కాలిపోయి బూడిదైన ఇంట్లోని వస్తువులు

జామిడిలో అగ్ని ప్రమాదం

● ఇల్లు దగ్ధం.. కాలి బూడిదైన వస్తువులు, నగదు

తాంసి, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): ఓ ఒంటరి మహిళ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. అనారోగ్యంతో భర్త చనిపోయి ఇద్దరూ అవిటి పిల్లలతో కాలం గడుపుతున్న ఆమెకు కంటతడి మిగిలింది. తాంసి మండలం జామిడి గ్రామానికి చెందిన దేవమ్మ ఒంటరి మహిళ. గురువారం ఉదయం దీపం వెలిగించి ఇంటి పనులు చేసుకొని ఉపాధి పనికి వెళ్లింది. దీపం కిందపడి ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇంట్లోని వస్తువులు, ఆమె జమ చేసుకున్న రూ.30వేల వరకు నగదు కాలిపోయాయి. ఇంటికి మంటలు అంటుకున్న విషయాన్ని గమనించిన గ్రామస్థులు మంటలను చల్లారపడంతో పెద్దప్రమాదం తప్పింది. ఉపాధి పనుల నుంచి వచ్చిన ఆమె కాలిబూడిద అయిన నగదు, వస్తువులను చూసి విలపించిన తీరు అందరినీ కలిచివేసింది.

సమయపాలన పాటించకుంటే చర్యలు: డీఎంహెచ్‌ఓ

తలమడుగు, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): వైద్యసిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్‌రాథోడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్యసిబ్బంది ఆసుపత్రిలోనే ఉండాలని సూచించారు. రేపు ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవం ఉన్నందున సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయనవెంట మండల వైద్యాధికారి డాక్టర్ హరీష్, సిహెచ్‌ఓ చిన్నయ్య, ఫార్మసిస్ట్ శైలజ, స్టాఫ్ నర్సు పంచశీల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశీదారు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ఆదిలాబాద్‌అర్బన్, ఏప్రిల్17(ఆంధ్రజ్యోతి): తాంసి మండలంలోని లింగుగూడలో అక్రమంగా మహారాష్ట్రనుంచి తీసుకువచ్చిన దేశీదారును విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రేండ్ల విజేందర్ తెలిపారు. లింగుగూడ గ్రామానికి చెందిన ఆత్రందేవరావుతోపాటు టేకం భర్మత్‌రావులు రూ.10వేల విలువ చేసే 90 మిల్లీలీటర్ల పరిమాణం గల 280 అనుమతి లేని దేశీదారు మద్యం సీసాలను మహారాష్ట్రనుంచి తెచ్చి విక్రయిస్తున్న సమయంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారని తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది హనుమంతు, శ్రీధర్ పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి

ఆదిలాబాద్ అర్బన్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త బండారి దేవన్నను మాజీ మంత్రి జోగురామన్న గురువారం పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు తలకు తీవ్రగాయమైన దేవన్నను మాజీ మంత్రి భుక్తాపూర్‌లోని ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

21న జాతీయ అప్రెంటిషిప్ మేళా

ఆదిలాబాద్‌అర్బన్,ఏప్రిల్17(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు జిల్లాకు మంత్రులు

● భూభారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరు
● ఏర్పాట్లను పరిశీలించిన కంది శ్రీనివాస్‌రెడ్డి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి

జైనథ్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం అవగాహన సదస్సుకు శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లాఇన్‌చార్జీ మంత్రిసీతక్క జిల్లాకు వస్తున్నట్లు ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బోరజ్ మండలం పూసాయిలో పైలెట్‌ప్రాజెక్టు కింద కొత్తరెవెన్యూ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం ఆయన పూసాయిలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పూసాయి గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని కోరారు. అలాగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూసాయి ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని కూడా సందర్శించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మసంతోష్‌రావు, లోకప్రవీణ్‌రెడ్డి, గుడిపల్లినగేష్, జహీర్‌రంజాని, బండారి సతీష్, సందనర్సింగ్, ఆవుల వెంకన్న, గంద్రత్‌రాజన్న, భూమన్న, తదితరులు ఉన్నారు.

గొట్కూరిలో పోషణ వారోత్సవాలు

తాంసి, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్కూరి గ్రామంలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానికంగా దొరికే పదార్థములతో, చిరుధాన్యాలతో వంటలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పౌష్టికాఆహారంపై తీసుకోవాలని ఎంపీవో లింగయ్య కోరారు. కార్యక్రమంలో కోటేశ్వర్, కృష్ణవేణి, నిఖిలేశ్వర్ తదితరులు ఉన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు : ఎంపీడీవో

నేరడిగొండ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 2వ దశ ఇందిరమ్మ ఇళ్లపై ఇందిరమ్మ కమిటీ సభ్యులతో రెండు సెషన్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించగా మండలానికి 335 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. మట్టి ఇల్లు, గుడిసె ఇల్లు, పాలిథిన్ కవర్ ఇల్లు, ఏసీ షీట్లు కప్పి నివాసముంటున్న వారికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం ఉత్తమ్, ఎంపీవో లక్ష్మణ్, ఎంఈవో భూమారెడ్డి, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

అక్రమ కలప స్వాధీనం

సిరికొండ, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఓ కార్పెంటర్ ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసిన కలపను స్వాధీనం చేసుకున్నట్లు సిరిచెల్మ రేంజ్ అటవీక్షేత్రాధికారి నాగవత్ స్వామి తెలిపారు. గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో దాడిచేయగా టేకు కలపతో చేసిన దాదాపు రూ.10వేల విలువ గల పర్నీచర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు ఉన్నారు.

నేటి నుంచి జొన్న కొనుగోళ్లు ప్రారంభం

తాంసి, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సహకార సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి జొన్నలు కొనుగోలు చేస్తున్నట్లు సీఈవో కేశవ్ పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క హాజరు కానున్నారని వెల్లడించారు. కొనుగోలు కేంద్రం వద్ద పూర్తిఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా వ్యవసాయ శాఖ వారు తేదీలను నిర్ధారిస్తారని, ఆ తేదీలలో వారి వారి జొన్నలు తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రంవద్ద రైతులు తమకు సహకరించాలని అన్నారు. ఒకటి రెండు రోజులు కొద్దిపాటి సమస్య తలెత్తిన ఆందోళనకు గురి కావద్దని, జొన్నలు కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉట్నూర్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీ రాథోడ్‌రమేష్ నివాసంలో నిర్వహించిన ఉట్నూర్ మండల బీజేపీ కార్యకర్తల వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కమిటీల సంఘటన సంరచన కార్యక్రమం అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌కు మండల ఇన్‌చార్జీ కసవేణి శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశానికి మండల ఎన్నికల ప్రభారీ హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో జాతీయ నాయకులు శ్రీరామ్‌నాయక్, జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్, మాజీ జడ్పీటీసీ సాడిగేగంగన్న, సీపతి లింగగౌడ్, మహిళా నాయకురాలు భగీర్థ, మండల ప్రధాన కార్యదర్శి బింగి వెంకటేశ్, సాడిగేరాజేశ్వర్, కాల్వరవి, తొగటినాగభూషణ్, రాథోడ్‌విఠల్, జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవో 65ను రద్దు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి

ఉట్నూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 65 ఆయూష్ ఉద్యోగులకు వ్యతిరేకంగా ఉందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసేలా కృషి చేయాలంటూ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్‌ను పోరాటాలు ఆయుష్ ఫార్మాసిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించామని అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి శంకర్‌లు తెలిపారు. 2005 నుంచి పని చేస్తున్న 62 మంది తొలగించాలని చూస్తున్న ప్రభుత్వం నిర్ణయాన్ని పరిశీలించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఆయూష్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అల్లోపతి చేసిన పార్మాసిస్టులనే అర్హులుగా ప్రకటిస్తూ నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. దీంతో ఆయూష్‌లో పనిచేస్తున్న 337 మంది కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 65ను రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాకిర్, రవీందర్, అశోక్‌లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



గవర్నర్ విష్ణుదేవ్‌కు సమస్యను వివరిస్తున్న ఎంపీ గొడెం నగేష్

ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసుల పరిష్కారం ఐటీడీఏ పరిధిలోనే ఉండాలి

● గవర్నర్ విష్ణుదేవ్‌కు విన్నవించిన ఆదివాసీ నాయకులు

ఆదిలాబాద్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసుల పరిష్కారం చేసే అధికారం ఐటీడీఏ పీవో పరిధిలోనే ఉండాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఏజెన్సీ ప్రాంతంలోని సివిల్ కేసుల అధికారం ఐటీడీఏ పీవోలకే ఉండాలని, రాష్ట్ర గిరిజన సలహా మండలి సమావేశం నిర్వహించాలని, ఐటీడీఏ గవర్నింగ్ బాడీ సమావేశాలు జరిపేందుకు రాష్ట్రప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేయాలని గవర్నర్‌కు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఆయనవెంట సార్‌మేడి మెస్రం సందుర్లు, పెందూర్ గోపీ, పెందూర్ ప్రభాకర్, కుంరం విఠల్‌రావ్, అర్కవసంత్‌రావ్, గిరి, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలు కోసం మధ్యవర్తులను నమ్మొద్దు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి ఆస్పత్రి ఖర్చులకు ఎంతో కొంత ఆర్థిక సాయం అందించేందుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 40 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్లు, నాయకులున్నారు.

అధిక దిగుబడి కోసం నాణ్యమైన విత్తనాలు వాడాలి

తలమడుగు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అధిక దిగుబడి సాధించేందుకు నాణ్యమైన విత్తనాలు వాడాలని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని సుంకిడి, తలమడుగు, కజ్జర్ల తదితర గ్రామాల్లోని విత్తనాలు, ఎరువులు విక్రయ కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సోదరులు విత్తనాలను కొనుగోలు చేసే ముందు మంచి కంపెనీ విత్తనాలు వాడాలన్నారు. అంతేకాకుండా విత్తనాలు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా దుకాణంలో రసీదు తీసుకోవాలన్నారు. రైతులకు నాసిరకం విత్తనాలు విక్రయిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పలు దుకాణాల్లో రిజిస్టర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సైన్స్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల వార్షిక దినోత్సవం, స్పోర్ట్స్ మీట్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.సంగీతతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

ఘనంగా ఫేర్‌వేల్ డే

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో గురువారం ఫేర్‌వేల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2022-25 బ్యాచ్ విద్యార్థులకు జూనియర్లు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు సినిమా, డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అలరించారు. తోటి విద్యార్థులు ఈలలు కేకలు వేస్తూ సందడి చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ అతిక్ బేగంను విద్యార్థులు సన్మానించారు.

భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం



మాడేగాంలో భూ భారతి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్

దిలావర్‌పూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భూ భారతి చట్టంతో భూ సంబంధ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని మాడేగాం, కదిలి గ్రామాల్లో భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులతో కలిసి అవగాహన కల్పించారు. సతమతమవుతున్న వారికి భూ భారతి చక్కని పరిష్కారం సూచిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నర్సాపూర్ మండలంలో..



భూ భారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి), ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యలను పరిష్కరించే వేదిక భూ భారతి చట్టమని నర్సాపూర్(జి) తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం నర్సాపూర్(జి) మండలంలోని రాంపూర్, బామ్ని(బి) గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ధరణిలో భూ సమస్యలపై పరిశీలన చేసే అవకాశం అధికారులకు ఉండేది కాదన్నారు. అయితే భూ భారతిలో అన్ని సమస్యలకు పరిష్కారాలు ఉన్నాయన్నారు. రైతుల మేలు కోసమే భూ భారతి చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ సుమలత, పంచాయతీ కార్యదర్శి గంగాజల, నవనీత, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. నర్సాపూర్(జి), ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యలను పరిష్కరించే వేదిక భూ భారతి చట్టమని నర్సాపూర్(జి) తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం నర్సాపూర్(జి) మండలంలోని రాంపూర్, బామ్ని(బి) గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ధరణిలో భూ సమస్యలపై పరిశీలన చేసే అవకాశం అధికారులకు ఉండేది కాదన్నారు. అయితే భూ భారతిలో అన్ని సమస్యలకు పరిష్కారాలు ఉన్నాయన్నారు. రైతుల మేలు కోసమే భూ భారతి చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ సుమలత, పంచాయతీ కార్యదర్శి గంగాజల, నవనీత, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కుంటాల, ఏప్రిల్, 17 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని మెదన్‌పూర్, అంబుగాం గ్రామాలలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టబోయే భూ భారతి పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. గతంలో ఉన్న ధరణిపోర్టల్‌కు బదులుగా ప్రభుత్వం భూ భారతి పథకంగా మార్చి అందులో ఉన్న లొసుగులన్నింటిని తొలగించడం జరిగిందని ఇప్పటి నుంచి రైతుల భూముల రిజిస్ట్రేషన్‌లు అన్ని సులువుగా జరుగుతాయని తహసీల్దార్ కమల్ సింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాజేశ్వర్, అడెల్లు, తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం

● బీజేపీ ఎన్నికల కమిటీ నిర్వహణ బాధ్యుడు వి.సత్యనారాయణగౌడ్

దిలావర్‌పూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయ దుందుభి మోగించడం ఖాయమని బీజేపీ ఎన్నికల కమిటీ నిర్వహణ బాధ్యుడు, బీజేపీ సీనియర్ నేత వి. సత్యనారాయణ గౌడ్ అన్నారు. దిలావర్‌పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు అయిండ్ల నర్సారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా అంకితభావంతో కృషి చేయాలన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలని అన్నారు. ప్రజలతో మమేకం అయినప్పుడు మన విజయాన్ని ఏ శక్తి అడ్డుకోజాలదన్నారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గంలో 12 మంది సభ్యులు, పార్టీ అనుబంధ మోర్చాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మహేశ్వర్‌రెడ్డికి అఖండ మెజార్టీని, ఎంపీగా నగేష్‌ను, మొన్నటికి మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డిని, కొమురయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించిన పార్టీ నాయకుల, కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదన్నారు. ఇదే స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను, సర్పంచ్‌లుగా బీజేపీ అభ్యర్థులను గెలిపించుకొని భాజపా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రమణారెడ్డి, జిల్లా నాయకులు డి. ముత్యంరెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శైలేశ్వర్, మాజీ సర్పంచ్ వీరేష్ కుమార్, విజయ్, సీనియర్ నాయకులు భోజారాం పటేల్, ధని నర్సయ్య, గంగారెడ్డి, సాయరెడ్డి, రాజు, ఎం. శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ గౌడ్

సోన్ బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

సోన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జాఫ్రాపూర్ సాయి బాబా మందిర ప్రాంగణంలో బీజేపీ నూతన మండల కార్యవర్గం ఏర్పాటు కొరకు సమావేశంలో అభిప్రాయాలు సేకరించి, మండల ఇన్‌చార్జి జమాల్‌కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాచకొండ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ముతకపల్లి నరేష్, మాజీ ఎంపీపీ హరీష్‌రెడ్డి, నాయకులు నర్సయ్య, సంతోష్, రాజేశ్వర్, దినేష్, గంగయ్య, సవీన్, గంగాధర్, పోశెట్టి, ప్రశాంత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి) మండలంలో..

నర్సాపూర్(జి), ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పద్మశాలి సంఘంలో బీజేపీ నూతన మండల కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అభిప్రాయాలు సేకరించి మండల ఇన్‌చార్జి తక్కల రమణారెడ్డికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరూ కలిసి పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, జిల్లా కార్యదర్శి రాజేందర్, కౌన్సిల్ మెంబర్ వినోద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మహేష్, నాయకులు అర్జున్, దత్తురాం, గంగారాం, సవీన్, ప్రవీణ్‌పటేల్, మహిపాల్, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్, సంజయ్‌లు పాల్గొన్నారు.

పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేస్తాం



పార్టీ సమావేశానికి హాజరైన నాయకులు

సారంగాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ పార్టీని గ్రామ గ్రామ బలోపేతం చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్ అన్నారు. గురువారం మండలంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ పార్టీ మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు ఇచ్చి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ ప్రతి గ్రామములో జెండాను ఎగరవేస్తుందని జోష్యం చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మెడిస్మా రాజు, చంద్రకాంత్ కరిపే విలాస్, సాహెబ్‌రావు, గంగారెడ్డి, చెన్నా రాజేశ్వర్, తిరుమల చారి, వీరయ్య, సాగర్‌రెడ్డి, రాజులతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

తానూర్ మండలంలో..

తానూర్ , ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : తానూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశం నిర్వహించినట్లు అధ్యక్షులు పూంద్ర లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల అబ్జర్వర్‌గా జాదవ్ రాజేష్‌బాబు బాబు వ్యవహరించినట్లు తెలిపారు. పలువురు అభ్యర్థులు పేర్లను ఇవ్వడం జరిగిందని, వారి పేర్లను పరిశీలించి తదుపరి నూతన కార్యవర్గాన్ని ఎన్నిక అబ్జర్వర్ ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోప కైలాస్, మాజీ అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పటేల్, నారాయణ్, శశిరపటేల్, సంతోష్ పటేల్, మాజీ సర్పంచ్ మారుతి , శికరప్ప, మండల శీనన్న, నాయకులు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



సోన్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం



ఎన్నికైన బీజేపీ నర్సాపూర్(జి) మండల కార్యవర్గం

పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

● బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్



పార్టీ రజతోత్సవ పోస్టర్లను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ ప్రతినిధులు

భైంసా, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): భారత రాష్ట్ర సమితి అవిర్భావించి 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరములోకి అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ వేడుకలను విజయంతం చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్ పిలుపునిచ్చారు. గురువారం భైంసాలోని ఎస్అర్ గార్డెన్స్‌లో భైంసా పట్టణ, మండల రజతోత్సవ వేడుక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ సమన్వయ కమిటీ ప్రతినిధి విలాస్ గాదేవార్ మాట్లాడుతూ నియోజక వర్గ పరిధి నుంచి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలన్నారు. ఇదే క్రమంలో భైంసా మున్సిపల్ కేంద్రం నుంచి 1500 మందికి తక్కువ కాకుండా మండల పరిధి నుంచి 1000 మందికి తగ్గకుండా రజతోత్సవ సభ కోసం సమీకరించాలని పేర్కొన్నారు. మండల, పట్టణ పరిధిలోని పార్టీ ప్రతినిధులు గ్రామ గ్రామాన, వార్డువార్డున పర్యటనలు చేపట్టి పార్టీ రజతోత్సవ వేడుకల విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పార్టీకి నియోజక వర్గ పరిధిలో పూర్వవైభవం తీసుకవచ్చేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కంకణ బద్దులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందులో భైంసా పట్టణ, మండల పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నాయి.

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

● ముథోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కొమ్రెవార్

కుబీర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ సమన్వయ సమితి నాయకుడు డా. కిరణ్‌కొమ్రెవార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎన్నిల అనీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయాలన్నారు. ప్రతి గ్రామం నుంచి వందలాదిగా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ స్టేట్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, పుప్పాల పీరాజీ, గంగాధర్ స్వామి మాజీ సర్పంచ్ జీ. బాబు, దేవన్న, ఏశాల విఠల్, తదితరులున్నారు.

పిచ్చి కుక్క దాడిలో 8 మందికి గాయాలు

మామడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : పిచ్చి కుక్క దాడిలో 8 మందికి గాయాలైన ఘటన మండలంలోని పొన్కల్‌లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ఓ పిచ్చి కుక్క వీధుల వెంట తిరుగుతూ నడుచుకుంటూ వెళ్తున్న వారిపై వెంటపడి దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. ఈ దాడిలో ఎక్కువ మంది చిన్నారులు ఉన్నారు. పిచ్చి కుక్క నోరు, చెవుల పైనే దాడి చేసి గాయాలు చేయగా ఆసుపత్రికి తరలించారు.

ఫటా..ఫట్...

రాజీవ్ యువ వికాసానికి మంచి స్పందన

• శివకుమార్, ఎంపీడీవో, ముథోల్



ఆంధ్రజ్యోతి: రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు ఎలా వచ్చాయి?

ఎంపీడీవో: మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను ఈ నెల 3వ తేదీ నుంచి 14వ తేదీ వరకు గ్రామాల్లోని నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని సంబంధిత పత్రాలను మా కార్యాలయంలో అందజేశారు. మంచి స్పందన వచ్చింది.

ఆంధ్రజ్యోతి: నిరుద్యోగులు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు...?

ఎంపీడీవో: ఈ నెల 3 నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తులను స్వీకరించాము. మొత్తం 915 దరఖాస్తులు అందాయి. ఇందులో బీసీ 184 దరఖాస్తులు, ఎస్సీ 338 దరఖాస్తులు, ఎస్టీ 95, క్రిస్టియన్ 1 దరఖాస్తు, మైనార్టీ 197 దరఖాస్తులు చేశారు.

ఆంధ్రజ్యోతి: తుది గడువు వరకు దరఖాస్తులు చేసుకోని వారికి ఇంకా ఏమైనా అవకాశాలు ఉన్నాయా..?

ఎంపీడీవో: ఈ నెల 14తో తుది గడువు ముగిసింది. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ముందుకెళ్తాం.

• (ముథోల్, ఆంధ్రజ్యోతి)

ప్రమాణాలు పాటిస్తేనే మద్దతు ధర

• వరి కోతలకు సిద్ధమవుతున్న రైతులు • కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్న అధికారులు

దిలావర్‌పూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైతులు ఇప్పుడిప్పుడే వరి కోతలకు సిద్ధం మవుతున్నారు. అటు అధికారులు సైతం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలో ఈ యాసంగిలో 4,716 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. అయితే ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌర సరఫరాల అధికారులు సూచిస్తున్నారు. రైతులు కొనుగోలు కేంద్రా లకు తరలించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందవచ్చని పేర్కొంటున్నారు.

మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

దిలావర్‌పూర్ మండలంలో మొత్తం 14 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 8, డీఆర్‌డీఏ (ఐకేపీ) ఆధ్వర్యంలో 6 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. దొడ్డు రకం ధాన్యానికి సంబంధించిన కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 5, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలు, సన్నరకం ధాన్యానికి సంబంధించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో 3, డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో 2 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఇవీ

మండలంలోని ఎనిమిది గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు నిర్ణయించారు. బన్సపల్లిలో రెండు కేంద్రాలు. ఇందులో ఒకటి దొడ్డు రకం ధాన్యం, మరొకటి సన్న రకం ధాన్యం, దిలావర్‌పూర్‌లో మూడు ధాన్యం కేంద్రాలకు రెండు దొడ్డు రకం, ఒకటి సన్న రకం, గుండంపల్లిలో రెండు కొనుగోలు కేంద్రాల్లో ఒకటి దొడ్డు రకం, మరొకటి సన్నరకం, కాల్వలో రెండు కేంద్రాలకు గాను ఒకటి దొడ్డు రకం, మరొకటి సన్నరం, కంజర్, న్యూలోలం, సాంగ్వి గ్రామాల్లో ఒక్కొక్క దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సిర్గాపూర్‌లో రెండు కేంద్రాల్లో ఒకటి దొడ్డు రకం, మరొకటి సన్న రకం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.


దిలావర్‌పూర్ మండలంలో సాగవుతున్న వరి ధాన్యం


వరి ధాన్యం ఆరబెడుతున్న రైతు

సన్న రకం ధాన్యానికి రూ. 500ల బోనస్

ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2,320లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2,300 లు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించగా, 33 రకాల వరి వంగడాలకు సంబంధించిన సన్న రకాలకు క్వింటాల్‌కు రూ. 500ల బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తునానరు. ధాన్యం డబ్బులు వచ్చాక, కొద్ది రోజులకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వారు తెలిపారు.

ధాన్యం నాణ్యత కోసం ఏ జాగ్రత్తలు తీసుకోవాలి

వరి ధాన్యం కోత సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే నాణ్యమైన ధాన్యం రాబట్టు కోవచ్చు.

- పూర్తి స్థాయిలో పొలం ఎండిన తర్వాత... పంటలో తేమ శాతం తక్కువ ఉన్నప్పుడు కోయాలి. లేదంటే తప్ప, తాలు ఏర్పడే అవకాశం ఉంది.
- యంత్రంలో జల్లెడ పరిమాణం సరైనదో కాదో చూసుకోవాలి.
- పొలంలో నడిచేటప్పుడు యంత్రం వేగం 18 ఎంపీఆర్, ఫ్యాన్ వేగం అధికంగా ఉండేలా చూడాలి.
- కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- పొలం కోసిన తర్వాత ధాన్యంలో తప్పలు, తాలు, మట్టి పెళ్లలు, రాళ్ల వంటివి లేకుండా చూసుకోవాలి.
- ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలి.
- ధాన్యాన్ని తూర్పారపట్టడం, లేదంటే ఇతర ప్రక్రియల ద్వారా శుద్ధి చేసిన తర్వాతనే కొనుగోలు కేంద్రానికి తీసుకుపోవాలి.

జాగ్రత్తలు పాటిస్తేనే ధాన్యానికి మద్దతు ధర

భైంసా, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో సాగు చేసిన ధాన్యం పంట చేతికొస్తోంది. అక్కడక్కడ కొనుగోళ్లు క్రమక్రమంగా జోరందు కుంటున్నాయి. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లే ముందు నాణ్యత ఉందో, లేదో సరిచూసుకోవాలి. తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకుని కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కుతుందని భైంసా వ్యవసాయాధికారి గణేష్ చెబుతున్నారు. ధాన్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయన మాటల్లోనే...

- వరికోసిన తర్వాత సక్రమంగా ఆరబెట్టక పోతే ధాన్యం రంగుమారి, నాణ్యత తగ్గే ప్రమాదం ఉంది. ధాన్యాన్ని బాగా ఆరబెట్టాలి.
- పంట మార్పిడి సమయంలో రాళ్లు మట్టి బెడ్డలు, చెత్తా, చెదారాం వంటి వ్యర్థాలు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ముందుగా తప్పలు, కల్తీ గింజలు పొట్టు, పొల్లు ఇతర వ్యర్థాలు లే కుండా శుభ్రంగా ఎగరబెట్టాలి.
- ధాన్యం మొత్తాన్ని ఒకేసారి కాకుండా దశలవారీగా తెస్తే మంచి ధర పొందవచ్చు.
- ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవడానికి ముందే తమ పేరును నమోదు చేసుకోవాలి.
- మట్టిపెళ్లలు రాళ్లు ఒక శాతానికి మించి ఉంటే తీసుకోరు.
- చెత్త ఆకులు ఒక శాతం. రంగు మారిన, మొలకెత్తిన పురుగులు తిన్న ధాన్యం 5 శాతం.
- పూర్తిగా తయారుకాని, కుచించుకుపోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకం మిశ్రమం 6 శాతం, తేమ 17 శాతం ఉండాలి.


వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న అన్నదాతలు


ప్రారంభోత్సవానికి ముస్తాబైన తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆరోగ్య కేంద్రం

• తీరనున్న సిబ్బంది, రోగుల కష్టాలు

తలమడుగు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ కింద కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తలమడుగు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో గత ప్రభుత్వ హయాంలో ఆయుష్మాన్ భారత్ పథకం కోటి 84 లక్షల రూపాయలతో నిర్మించిన ఆరోగ్య కేంద్రం నేడు మంత్రి సీతక్క, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుండడంతో ఇన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైద్య సిబ్బందికి రోగులకు సమస్యలు దూరం కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ మంజూరు కాకపోవడంతో పశువులు ఇతర జంతువులు ఆస్పత్రి ఆవరణకు వచ్చే అవకాశం ఉన్నందున మంత్రి స్పందించి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో మండల వాసులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదు. జిల్లా అధికారులు స్పందించి డిప్యూటేషన్‌పై వెళ్లిన వైద్య సిబ్బందిని మండల కేంద్రంలో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి

• ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన రగల్‌జెండా కమిటీ సభ్యులు


ఉట్నూర్‌లో ఎమ్మెల్యే బొజ్జుపటేల్‌కు ఆహ్వాన పత్రికను అందిస్తున్న రగల్‌జెండా కమిటీ నాయకులు

ఉట్నూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే అమర వీరుల సంస్మరణ సభకు రావాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జుపటేల్‌ని రగల్‌జెండా కమిటీ స భ్యులు ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అమరులవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివాసీలు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ప్రతి ఒక్కరు పెద్దఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రగల్‌జెండా కమిటీ అధ్యక్షుడు తొడసం నాగోరావు, మాజీ అధ్యక్షుడు కొరెంగ సుంకటరావు, ఆదివాసీ సంఘాలు నాయకులు మేస్రం నాగనాథ్, జుగ్నాక భారత్, దుర్వప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


ఎండల తీవ్రతకు నిర్మానుషంగా మారి కనిపిస్తున్న ప్రధాన కూడళ్లు

మళ్లీ భానుడి భగభగలు

• ఆదిలాబాద్‌లో రికార్డు స్థాయిలో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

ఆదిలాబాద్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భానుడి భగభగలకు పగటి ఉష్ణోగ్రతలు మళ్లీ అమాంతంగా పెరిగి పోతున్నాయి. ఇన్నాళ్లు అడప దడపగా కురిసిన అకాల వర్షాలతో వాతావరణం కొంత చల్లబడినట్లు కనిపించిన గత రెండు రోజులుగా ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతల తీవ్రత అధికంగా కనిపిస్తుంది. గురువారం జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 40.8 డిగ్రీలు కాగా కనిష్ఠంగా 27.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే అత్యధికంగా బేల మండలం చప్రాలలో 43.3, బేలలో 43.0, తలమడుగులో 42.3, సిరికొండలో 42.2, తాంసిలో 42.0, మావలలో 41.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దాదాపుగా జిల్లా వ్యాప్తం గా 40 డిగ్రీల పైనే పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల తీవ్రతకు భూగర్భ జలాలు వేగంగా అడుగంటుక పోవడంతో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మునుపెన్నడు లేని విధంగా ఏప్రిల్ మాసంలోనే తీవ్రమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. రాబోయే మే మాసంలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబెలెత్తి పోతున్నారు. అప్రకటిత కరెంట్ కోతలతో పగలు రాత్రి తీవ్రమైన ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. జిల్లాపై మరికొన్నాళ్ల పాటు వడగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.

దశాబ్దాల కల నెరవేరిన వేళ

• రూ.3 కోట్ల 30 లక్షలకు బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు

బోథ్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దన్నూరు గ్రామం రాజకీయంగా ఆర్థికంగా వ్యవసాయపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన గ్రామం అయితే ఆ గ్రామానికి సమీపంలో ఉన్న వాగు పైన లో లెవెల్ ఉండడంతో చిన్నపాటి వర్షానికి వాగు ఉప్పొంగి ప్రవహించేది. అయితే గ్రామ స్థులకు బాహ్య ప్రపంచానికి సంబంధాలు ఉండేవి కావు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందుల గురయ్యేవారు.


దన్నూర్ గ్రామం సమీపంలో ఉన్న బ్రిడ్జి

• దశాబ్దాల పోరాటం ఫలించిన వేళ

దశాబ్దాల కాలంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులతో పాటు రాజకీయ పక్షాన వారు ధర్నా కార్యక్రమాలను చేపడుతూ వచ్చారు. అయితే బ్రిడ్జి నిర్మాణానికి ప్రతీ ఎన్నికల సందర్భంగా తాము ముందుండి ఎదురు మంజూరు చేయిస్తామని నాయకులు మాటిచ్చేవారు. అయితే నాయకుల మాటలు నీటి మూటలు కాగా గ్రామస్తులు ఆవేదనకు గురయ్యేవారు బ్రిడ్జి నిర్మాణం హామీగానే మిగిలిపోతున్నదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తపరిచేవారు.

• మాట నిలుపుకున్న మంత్రి సీతక్క

గ్రామంలో గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారానికి వచ్చిన మంత్రి సీతక్క తాను బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామస్తులు మాత్రం అందరి నాయకుల్లాగానే మంత్రి హామీ ఇచ్చిపోతుందనుకున్నారు. అయితే బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సిఆర్ఆర్ గ్రాండ్ ద్వారా మూడు కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో పాటు ఈనెల 19న శంకుస్థాపన కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తమవుతుంది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం మంత్రి మాట నిలుపుకోవడంతో హర్షం వ్యక్తపరుస్తున్నారు.

లారీలో కూలర్‌ను అమర్చిన డ్రైవర్


లారీలో అమర్చిన కూలర్

ఉట్నూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): అన్నదమ్ముల వలే కలిసి మెలిసి ఉంటూ ఒకే లారీపై పని చేస్తున్న డ్రైవర్ తన సహచరుడైన క్లీనర్ ఆరోగ్యం కోసం కూలర్‌ను అమర్చాడు. లారీ డ్రైవర్ రామ్ సింగ్, క్లినర్ రాకేష్‌లు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు. మధ్యప్రదేశ్ నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్‌కు పత్తి విత్తనాలు లోడు తీసుకుని వస్తుండగా క్లీనర్ రాకేష్ ఆరోగ్యం క్షీణించింది. మండుతున్న ఎండలకు ఇబ్బంది పడుతున్న క్లినర్ కోసం వెంటనే కూలర్ కొనుగోలు చేసి లారీలో అమర్చాడు. వేసవి తాపానికి లారీ నడపడం కూడా కష్టం కావడంతో కూలర్ ఏర్పాటు చేసు కోవడం వల్ల ప్రయాణం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఉట్నూర్ మండలంలోని ఎక్స్‌రోడ్డు వద్ద లారీ ఆగినప్పుడు డ్రైవర్ రామ్ సింగ్‌ని ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా మండుతున్న ఎండలకు కూలర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల సాఫీగా ప్రయాణం సాగిస్తున్నామని వివరించారు. లారీ డ్రైవర్ రామ్ సింగ్ ఐడియా భలేగా ఉందని పలువురు ప్రశంసించారు.


రాజస్థాన్ నుంచి విత్తనాలతో వెళ్తున్న లారీ

అసిస్టెంట్ ప్రొఫెసర్ల వినూత్న నిరసన

• తమ ప్రతిభ పత్రాలతో ప్రదర్శన

బాసర, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ వద్ద అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆందోళన కొనసాగుతోంది. రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్ విధులను బహిష్కరించి గత కొన్ని రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. 9వ రోజు గురువారం అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ స్టడీ పీహెచ్‌డీ డిగ్రీలు, పోస్ట్ డాక్టరేట్ సర్టిఫికెట్లు, గోల్డ్ మెడల్స్ ను ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాట్లాడుతూ ప్రతిభకు తగ్గ గుర్తింపు అనే నినాదంతో ఈ నిరసన చేపట్టినట్లు చేప్పారు. యూజీసీ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ నియామకాలు జరిగియని గుర్తుచేశారు. రెగ్యులరైజ్‌కు అన్నీ అర్హతలున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో తమ సమస్యలపై గళమెత్తి ఇప్పుడు పట్టించుకోక పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సైతం తమకు ఇచ్చిన హామీని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. యూనివర్సిటీ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ప్లకార్డులు, నినాదాలతో నిరసన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఉపేందర్, కృష్ణ ప్రసాద్, కుమార్ రాగుల, డాక్టర్ పావని, డాక్టర్ శ్వేత, రాకేష్ రెడ్డి, రాకేష్ రోషన్, విఠల్, కాశన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


గోల్డ్ మెడల్స్ ప్రదర్శిస్తూ నిరసన తెలుపుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు



సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న బాలికలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

మహోన్నత సంకల్పంతో ముందుకు వెళ్లాలి: ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఉట్నూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు మహోన్నత సం కల్పంతో ముందుకు వెళతే లక్ష్యాలు సునాయసంగా సాధించవచ్చని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ కుమురం భీం ప్రాంగణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షి కోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంకిత భావంతో చదువుకొని సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. డిగ్రీ కళాశాలలో ఉన్నత చదువులు చదివిన ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఉన్నారని, వారి సహకారంతో గైడెన్స్ తీసుకుంటు కష్టపడి చదువుకునే మనస్తత్వం ఉంటే మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావచ్చు అన్నారు. డిగ్రీ అనంతరం కూడా విశ్వ విద్యాలయాలకు వెళ్లి ఉన్నత చదువుతు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా పట్టుదలతో చదవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో రిక్షా లాగి కొడుకును చదివిస్తున్న విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల కలలు సహకారం చేస్తూ సివిల్ సర్వీస్ పరీక్షల్లో రాణిస్తున్నారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పోటీ పరీక్షలు రాయాలంటే ఇంగ్లీష్ రావడం అనేది తప్పని, భాష ఏదైనా చదివే తీరు పట్ల ఉంటుంద న్నారు. చదువుపై ఆర్థిక భారం పడకుండా ఇబ్బందులు అధిగమిస్తూ చదవాలన్నారు. ప్రతీ విద్యార్థి తాము కూడా ఉత్తమ ఉద్యోగులుగా, ప్రజా ప్రతినిధులుగా ఎదుగుతు శాసించే స్థానాలలో ఉండి సమాజ సేవకు అంకితం కావాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన క్రికెట్ పోటీల్లో, పాటల పోటీలలో, సాంస్కృతి కార్యక్రమాలలో విజయం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రతాప్‌సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోతు వసంతరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.




డీసీఎంఎస్ వర్సెస్ పీఏసీఎస్


కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు (ఫైల్)

» ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపులపై జగడం » కమీషన్ డబ్బులపైనే పేచీ » మొదలైన రాజకీయ ఒత్తిళ్లు



నిర్మల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రా ల కేటాయింపు వ్యవహారం గందరగోళానికి కారణమవుతోంది. ముఖ్యం గా డీసీయంయస్, పీఏసీఎస్‌ల మధ్య ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు విషయంలో జగడం జరుగుతోంది. గతంలో డీసీయంయస్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేవారు. ఈ సారి డీసీయంయస్‌కు ఒక్క కేంద్రాన్ని కూడా కేటాయించకపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే మాత్రం పీఏసీఎస్‌లకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించవద్దంటూ పట్టు బడుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ ఎమ్మెల్యే ఒత్తిడి కారణంగానే పీఏసీఎస్‌ల విషయంలో డైలమా నెలకొంటోంది. ఇదిలా ఉండగా డీసీయంయస్‌కు కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తే వారు ప్రైవేటు వ్యక్తులకు ఈకొను గోలు వ్యవహారాన్ని అప్పజెపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. ఇలా ఒక్కో కేంద్రం నిర్వాహకుని నుంచి మూడున్నర లక్షల నుంచి ఐదు లక్షల వరకు డిపాజిట్ తీసుకుంటున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయి తే రైతుల నుంచి కొనుగోలు చేసిన క్వింటాల్ ధాన్యానికి ప్రభుత్వం రూ.32 కమిషన్ చెల్లిస్తుంది. ఈ రూ.32 కమిషన్ నుంచి 16 డీసీయంయస్‌కు పోగా సెంటర్ నిర్వహించిన ప్రైవేటు వ్యక్తికి రూ.16లను చెల్లిస్తున్నారంటున్నారు. ఈ సారి డీసీయంయస్‌కు ఒక్క కొనుగోలు కేంద్రాన్ని కేటాయించకపోవడంతో మొన్నటి వరకు డీసీయంయస్ కొనుగోలు కేంద్రాలను నిర్వహించిన ప్రైవేటు వ్యక్తులు నష్ట పోయే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు. దీంతో ఈ ప్రైవేటు వ్యక్తులు ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్‌లకు కాకుండా డీసీయంయస్‌కు కేటాయించేట్లు ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఆరోపణలున్నాయి. మంచిర్యాల జిల్లాలో మాత్రం అక్కడి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పీఏసీఎస్‌లకు, మహిళ పొదుపు సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయింపజేయ డం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఇప్పటి వరకు ఆ జిల్లాలో 70 శాతం కొనుగోలు కేంద్రాలను కేటాయించారు. జిల్లాలో మాత్రం కొనుగోలు కేంద్రాల కేటాయింపు వ్యవహారంపై ఇంకా స్పష్టత లేదు. కొనుగోలు కేంద్రాలు కేటాయించడం ద్వారా ప్రతీ సీజన్‌కు రూ.5 కోట్ల మేరకు కమీషన్ వస్తుందని ఈ డబ్బంతా డీసీయంయస్ హెడ్‌క్వార్టర్ అయిన ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికే చేరిపోతాయని నిర్మల్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదని చెబుతున్నారు. అయితే జిల్లాలో ఈసారి పూర్తిగా డీసీయంయస్‌ను పక్కన పెట్టారు. జిల్లాలో మొత్తం 302 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తలపెట్టగా ఇందులో నుంచి 180 దొడ్డు రకం, మరో 122 సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా నిర్ధారించారు. ఈ కేంద్రాల నుంచి డీఆర్డీఎకు 88 దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు, 65 సన్నరకం కొనుగోలు కేంద్రాలు కలిపి మొత్తం 153 కేంద్రాలను అలార్ట్ చేశారు. అలాగే పీఏసీఎస్‌లకు 89 దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు మరో 55 సన్నరకం కొనుగోలు కేంద్రాలను కలిపి మొత్తం 144 కేంద్రాలను కేటాయించారు. డీసీసీకి 03 దొడ్డు రకం కేంద్రాలు, 01 సన్నరకం కేంద్రాన్ని అలార్ట్ చేశారు.

ప్రతిసారి డీసీయంయస్‌కే ప్రాధాన్యం

కాగా చాలా సంవత్సరాల నుంచి ఉమ్మడి జిల్లా ప్రాతిపాదికన ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపులో డీసీయంయస్‌కు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వస్తున్నారు. జిల్లాలు విడిపోయినప్పటికీ డీసీయంయస్ మాత్రం ఆదిలాబాద్ కేంద్రంగానే కొనసాగుతూ అక్కడి నేతల ఆధిపత్యంలోనే ఉంటోంది. దీని కారణంగా నిర్మల్ జిల్లా నుంచి ప్రతి సీజన్‌కు దక్కే రూ. 5 కోట్ల ఆదాయం మాత్రం డీసీయంయస్ దక్కుతుండడం ప్రస్తుతం వివాదానికి కారణమవుతోంది. డీసీయంయస్‌కు కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తే నిర్మల్ జిల్లాకు వచ్చే లాభం రాకుండా పోతోందని చెబుతున్నారు. దీని కారణంగానే ఈ సారి డీసీయంయస్‌ను పక్కన పెట్టి డీఆర్డీఎ ఆధ్వర్యంలో మహిళ సంఘాలకు, రైతుల ఆధ్వర్యంలోనే పీఏసీఎస్‌లకు కొనుగోలు కేంద్రాలను కేటాయించడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

చర్చనీయాంశమవుతున్న రాజకీయ నేతల జోక్యం

ఇదిలా ఉండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్‌లకు కాకుండా డీసీయంయస్‌కే కేటాయించాలంటూ అధికారులపై ఓ ఎమ్మెల్యే ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం సహకారం రంగంలో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. డీసీయంయస్‌కు కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తే వాటి నిర్వహణ బాధ్యతలను రాజకీయ నేతల అనుచరులకు అప్పగించే అవకాశం ఉంటుందని దీంతో ప్రతి సీజన్‌కు రూ. 5 కోట్ల ఆదాయం తమ అనుయాయులకు దక్కుతుందన్న భావనతోనే సదరు ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు పేర్కొంటున్నారు. అయితే అధికారులు మాత్రం ఒత్తిళ్లను పక్కన పెట్టి ఇప్పటికే జిల్లాలోని పీఏసీఎస్‌లకు అలాగే డీఆర్డీఎ ఆధ్వర్యంలోని మహిళ పొదుపు సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించారు. మొత్తానికి ఈ సారి ధాన్యం కొనుగోలు కేంద్రాల వ్యవహారం డీసీయంయస్, పీఏసీఎస్‌ల మధ్య కోల్డ్‌వార్‌గా మారిందని అంటున్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భూభారతి చట్టం అమలులోకి తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి సీతక్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో చిన్ను, జునైద్ మెమన్, సమరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్న బియ్యం వరం

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ


పరిమండల్‌లో భోజనం చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్

మామడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : పేదలకు సన్న బియ్యం వరం లాగా అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ అన్నారు. గురువారం రోజున జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరసింహారెడ్డితో కలిసి మామడ మండలంలోని పరిమండల్ గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు నూక నాగవ్వ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్నబియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం ఎన్నో మంచి పథకాలు అమలు చేశారని, కాంగ్రెస్‌తోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు పరిచి నిరుపేదల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పీవీ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ అమృత జైసింగ్, పరిమండల్ మాజీ సర్పంచ్ దశరథ్, వికాస్‌రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయం

కుంటాల, ఏప్రిల్, 17 : (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ నవోదయ పాఠశాలలో ప్రవేశం కొరకు అత్యధికంగా సీట్లు సాధించడం అభినందనీయమని ఎంఈవో ముత్యం, వ్యవసాయ అధికారి విక్రమ్ అన్నారు. గురువారం ఇటీవల మండల కేంద్రం కుంటాల సృజన విద్యానిలయం నుంచి 34 మంది విద్యార్థులు నవోదయ ప్రవేశం కొరకు ఎంపిక కావడంతో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ గంగన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం వల్లనే ఇంతమంది విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ మంది విద్యార్థులకు నవోదయలో ప్రవేశం పొందేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకే బీఎస్ఎన్ఎల్ సేవా శిబిరం

● ఏరియా డివిజనల్ ఇంజినీర్ ఎన్. శర్మన్


వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న శర్మన్

ఖానాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే ఖానాపూర్‌లో బీఎస్ఎన్ఎల్ సేవా శిబిరం నిర్వహించినట్లు ఖానాపూర్ ఏరియా డివిజనల్ ఇంజినీర్ ఎన్. శర్మన్ తెలిపారు. గురువారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల సేవా శిబిరానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నెట్ వర్క్ సిగ్నల్ సమస్యలను వినియోగదారుల నుండి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించే లక్ష్యంతోనే శిబిరాన్ని నిర్వహించినట్లు శర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ ఇంజినీర్లు రమ్య, జ్యోతి, ప్రవీణ్, శ్రీనివాస్, తదితరులున్నారు.

మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి


కుంటాల మండల సమైఖ్య భవనంలో రికార్డులను పరిశీలిస్తున్న ఇన్‌చార్జీ డీఆర్‌డీవో శ్రీనివాస్

కుంటాల, ఏప్రిల్, 17 : (ఆంధ్రజ్యోతి) : మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సిబ్బంది కృషి చేయాలని ఇన్‌చార్జీ డీఆర్‌డీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం కుంటాల మండల సమైఖ్య భవనంలో సమైక్య పనితీరు, స్త్రీనిధి రుణాల రికవరీ, బ్యాంకు లింకేజీ, నెల నెలా రుణాల రికవరీ తదితర వాటిపై రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ శివ, సీసీలు పెంటన్న, యూసుఫ్, కవిత ఉన్నారు.

అబాకస్‌లో రబీంద్ర విద్యార్థుల ప్రతిభ


సాధించిన మెడల్స్‌తో విద్యార్థులు

ముథోల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని రబింద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు విశ్వం ఎడ్యుటెక్ హైదరాబాద్ వారు నిర్వహించిన అబాకస్ పోటీలో అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ తెలిపారు. 24 మంది విద్యార్థుల్లో 12 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించగా, మరో 12 మంది సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలను రద్దు చేయాలి

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్యా శాఖలో ఓపెన్ స్కూల్ రిసోర్స్ పర్సన్ అదనపు బాధ్యతలు రద్దు చేయాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. అధ్యక్షులు రాజేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ గురువారం డీఈవోకు వినతిపత్రం అందజేశారు. పీజీ హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్లను తీసుకోవాలని నిబం ధన ఉందని తెలిపారు. ఓపెన్ స్కూల్‌లో పని చేసే ఫ్యాక ల్టీని నియమించాలని కోరారు. సొసైటీ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి


కలెక్టర్ అభిలాష అభినవ్


హాజరైన అధికారులు, రైతులు

మామడ, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యలు పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం మామడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి, నూతన ఆర్‌వోఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్‌లో భూ మ్యాపింగ్ నమోదవుతుందన్నారు. భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. సీనియర్ ఉన్నత అధికారులు చట్టాల, న్యాయ నిపుణులు ఎంతో కాలం కసరత్తు చేసిన తర్వాత భూ భారతి చట్టం రూపు దాల్చిందని తెలిపారు. సదస్సులో రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలపై వివరాలు తెలియజేశారు. మండలానికి చెందిన రైతులు నుండి భూ సంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్ష నిర్వహించారు. కొత్త చట్టంతో తమ సమస్యలు తొలగిపోతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తే త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూ భారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

తదనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించి, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాల జాబితాను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల గదిని తనిఖీ చేసి, అన్ని రకాల రిజిస్టర్లు సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో గంగాసాగర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి సంధ్యారాణి, ఏపీవో శివాజీ, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంపై అవగాహన కల్పించేందుకు గురువారం మండలంలోని న్యూ పోచంపాడ్ రైతువేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. అప్పీల్ ప్రక్రియ ఉచిత న్యాయ సహాయంతో పాటు, ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసే వెసులుబాటు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల లాంఛనీకరణ, సాదా బైనామాల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో రైతులకు వివరించారు. అంతకు ముందు భూ భారతి చట్టంపై అవగాహన కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానంద్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్

సోన్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన నమూనాల వల్ల ఆచరణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలు సులువుగా అర్థమవుతాయని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం సందర్శించారు. పాఠశాలలోని ఖగోళ విజ్ఞాన ప్రయోగశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ప్రయోగశాలను ఉపయోగించి పాఠశాలలోని విద్యార్థులందరికీ నైపుణ్యాలు పెంపొందించేలా ఆచరణాత్మక విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని ఏ ప్రైవేట్ పాఠశాలలో కూడా ఇటువంటి ప్రయోగశాల లేదన్నారు. ఇటువంటి సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థుల్లో పఠనాసక్తి, నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో పి.రామారావు, సెక్టోరల్ అధికారి రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి వినోద్, తహసీల్దార్ మల్లేష్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెప్మా నిర్వాహణాధికారులపై బీజేపీ శ్రేణుల మండిపాటు

● చర్యలు తీసుకోవాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేత


పీఎం స్వనిధి యోజన బోర్డులను ప్రదర్శిస్తున్న బీజేపీ ప్రతినిధులు


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ ప్రతినిధులు

భైంసా, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి స్వనిధి యోజన పథకపు ప్రచార బోర్డుల పంపిణీ చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మెప్మా నిర్వాహణాధికారులపై చర్యలు తీసుకోవాని భైంసా పట్టణ బీజేపీ శ్రేణులు మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్‌కు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత విషయంలో గురువారం బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయానికి తరలివెళ్లి అధికారులను నిలదీసారు. మెప్మా విభాగంలో పంపిణీ చేయకుండా మూలన పెట్టి ఉన్న పీఎం స్వనిధి యోజన ప్రచార బోర్డులను ప్రదర్శిస్తూ నిరసనకు దిగారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు ప్రచార బోర్డుల పంపిణీ చేపట్టకుండా కార్యాలయానికే పరిమితం చేసిన మెప్మా నిర్వాహణాధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందేశారు.ఈ సందర్భంగా బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, కార్యదర్శి భూ కిరణ్, పీఏసీఎస్ డైరెక్టర్ వడ్నపు శ్రీనివాస్, ప్రతినిధి రావుల రాము,రావుల పోశెట్టి, బండారి దిలీప్ తదితరులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటంతోనున్న పీఎం స్వనిధి యోజన పథకపు ప్రచార బోర్డులను మెప్మా నిర్వాహణాధికారులకు కావాలనే పంపిణీ చేయకుండా కార్యాలయానికే పరిమితం చేసారని విమర్శించారు.

సంబంధిత ప్రచార బోర్డుల ద్వారా బీజేపీకి పట్టణ పరిధిలో ఆదరణ పెరుగుతుందనే అక్కసుతోనే పంపిణీ చేయలేదని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు, మెప్మా నిర్వాహణాధికారులు ఇకనైనా కుంటి సాకులు విడనాడి పీఎం స్వనిధి ప్రచార బోర్డుల పంపిణీని చేపట్టాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు. ఇందులో ఆయా వార్డుల ప్రతినిధులు కాసర్ల ప్రవీణ్, లింగోజీ , బీమా శంకర్, అనిల్, గాలి రాజన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయండి


కుంటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్

కుంటాల, ఏప్రిల్, 17 : (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ పథకంలో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం కుంటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్దిదారుల ఎంపికతో పాటు నిర్మాణం పనులలో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం, పలు శాఖల అధికారులు ఉన్నారు.

ఉరివేసుకొని వృద్ధుడి మృతి



సారంగాపూర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల వంజర్ గ్రామానికి చెందిన తోకల పోశెట్టి(65) అనే వృద్ధుడు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తోకల పోశెట్టి గత కొన్ని సంవత్సరాల నుండి ఒంటరిగా హనుమాన్ మందిరంలో జీవితాన్ని గడుపుతున్నాడు. మనస్తాపం చెంది గురువారం గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

తాగునీటి లీకేజీపై పట్టింపు కరువు


లీకేజీతో చిత్తడిగా మారిన రోడ్డు

కుభీర్, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి) : ఓ వైపు వేసవిలో నీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు లీకేజీలతో తాగు నీరు వృధా అవుతూనే ఉంది. మండల కేంద్రంలోని బట్టిగల్లీ హనుమాన్ ఆలయం ముందు ప్రధాన రహదారిపై పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడి నెలలు గడుస్తున్న పట్టించుకునే వారు కరువయ్యారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలలుగా తాగు నీరు సరఫరా చేసే సమయంలో నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంత చిత్తడిగా మారి దారిన తహసీల్దార్ కార్యాలయం, రైతువేదిక, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లే మండల వాసులు, అధికారులు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికయిన అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.